వాల్మీకివిగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మర్రి

పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మర్రి

తిమ్మాజీపేట, మార్చి 9 : మండలంలోని అప్పాజిపల్లి గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన రావడంతో గ్రామానికి, సమాజానికి మంచి చేస్తుందన్నారు. అందరు భక్తిభావంతో మెలగాలని, గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు జోగుప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు తిరుపతమ్మ, వేణుగోపాల్‌గౌడ్, నాయకులు హుస్సేనీ, వెంకటేశ్, జల్లి రమేశ్, వెంకటయ్య, వెంకటయ్య,సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

మహిళలకు స్కిల్ డెవలప్‌మెంట్ సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 9 : జిల్లా కేంద్రంలో తేజ ఫంక్షన్‌హాల్‌లో సూక్ష్మ చిన్నతరహా పరిశ్రమల చేత శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి స్కిల్ డెవలప్‌మెంట్ సర్టిఫికేట్‌ను ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పలువురుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జకినాలపల్లిలో కార్యకర్తల కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఊర్కొండ, మార్చి 9 : మండలంలోని పలువురు కార్యకర్తలను ఆదివారం మాజీ ఎమ్మెల్యే మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీమంత్రి లక్ష్మారెడ్డి పరామర్శించారు. మండలంలోని గత వారం పాముకాటుకు మృతి చెందిన సాయిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించినారు. అంతకుముందు కల్వకుర్తి ప్రైవేటు దవాఖానాలో కరెంటుషాక్‌కు గురైన దశరథంగౌడ్ కుమారుడిని, మాదారం చెందిన మల్లేశ్‌ను, రారెడ్డిపల్లికి చెందిన గోవింద్ శ్రీకాంత్ పరామర్శించి ఆనంతరం గుడిగాన్ పల్లి ఊర్కొండపేటలోని అక్బర్ ఇంటికి వెళ్లి టీ తాగారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ద్యాప వీరారెడ్డి, గిరినాయక్, క్రిష్ణగౌడ్, జంగయ్య, మ్యాకల శ్రీను, గోపాల్‌గుప్త, శేఖర్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

ప్రజా సమస్యలపై సర్వే చేస్తున్న సీపీఎం నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 9 : జిల్లాలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఎం శాఖ కార్యదర్శి సురేశ్ అన్నారు. ఆదివారం మండలంలోని బొందలపల్లిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. అనేక మంది పేదలు ఇండ్లు లేక గుడిసెల్లో దుర్భర జీవన జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఉమ్మడి కుటుంబాలు చిన్నఇండ్లలో జీవనం కొనసాగించడం చాలా కష్టంగా ఉందన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే డ్రైనేజీ లేని కాలనీల్లో మురుగునీరు రోడ్ల పైకి వస్తుందని డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలన్నారు. పట్టణ అభివృద్ధి మీద పెట్టిన దృష్టి పల్లెలపై లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు తక్షణమే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సుభాశ్, శివరాం, కుర్మయ్య, శివ, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

గుంతలను పూడ్చాలి..

బల్మూరు, మార్చి 9 : మండలంలోని అనంతవరం నుంచి అంబగిరికి వెళ్లే ప్రధాన రోడ్డుపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని గ్రామస్తులు, ప్రయాణికులు శనివారం కోరారు. ఈ గ్రామల మీదుగా లింగాల మండలంలోని అప్పాయిపల్లి, శ్రీరంగాపూర్, ఎర్రమెట, చెన్నంపల్లి, పద్మన్నపల్లి గ్రామలకు ప్రతి రోజూ వివిధ వివిధపనుల నిమిత్తం వెళ్లనున్నట్లు తెలిపారు. రోడ్డు పూర్తిగా గుంతలుగా ఉండడంతో తరుచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చాలని వారు కోరుతున్నారు.

అధ్వానంగా బీటీ రహదారులు

- కనీస మరమ్మతు లేక నరకాన్ని తలపిస్తున్న రోడ్లు
- వాహనదారులకు తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

కోడేరు, మార్చి 9 : మండల వ్యాప్తంగా రహదారులు అధ్వానంగా తయారై ప్రయాణికుల పాలిట శాపంగా మారాయని ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. ఎటు చూసినా గుంతలు, కంకర రాళ్లు తేలిఉండటంతో ఆర్టీసీ బస్సులు, ద్విచక్రవాహనాలు ఆటోలు ఈ రోడ్లపై ప్రయాణం చేసేందుకు ఎన్నో ప్రయాసలకు గురవుతున్నారు. గత కొంత కాలంగా బీటీ రోడ్లకు మెయింటనెన్స్ లేక పోవడంతో రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. కొల్లాపూర్ మండలం సింగోటం క్రాస్ రోడ్డు నుంచి వయా, ఎత్తం, నాగులపల్లి, ముత్తిరెడ్డిపల్లి, తుర్కదిన్నె, సింగాయిపల్లి, ఏదుట్ల వరకు బీటీరోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 36 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో పనులను మొదలు పెట్టిన కాంట్రాక్టర్ సింగోటం క్రాస్ రోడ్డు నుంచి ఎత్తం, నాగులపల్లి గ్రామాల మధ్య వరకు బీటీ వేసి వదిలేశారు. అలాగే కోడేరు మండలం నర్సాయపల్లి క్రాస్ రోడ్డు నుంచి వయా మైలారం మీదుగా చెన్నారం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 30కోట్లు కేటాయించారు. ఈ నిధులతో 16.9కిలో మీటర్ల వరకు బీటీ రోడ్డు పూర్తి చేయాల్సి ఉండగా 11.5 కిలోమీటర్ల వరకు మాత్రమే బీటీ వేసి వదిలేశారు. దీంతో ఆయా గ్రామాల రోడ్లపై ప్రతి నిత్యం ఆర్టీసీ బస్సులు ఇతర ప్రైవేట్ వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా మండలంలోని కల్వకోలు నుంచి వయా కొండ్రావుపల్లి మీదుగా మైలారం వరకు ఉన్న పంచాయతీరాజ్ రోడ్డు మరమ్మతుకోసం నిధులు మంజూరైనా సదరు కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టకపోవడంతో నిధులు తిరిగి వెళ్లాయి. అలాగే పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ నుంచి వయా ఖానాపూర్ మీదుగా కోడేరు వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు కాగా గంట్రావుల్లి శివారు వరకు బీటీ వేశారు. అక్కడి నుంచి ఖానాపూర్ శివారు వరకు రోడ్డుపై మట్టివేసి వదిలేశారు. ఖానాపూర్ సమీపంలో వాగుపై వంతెన నిర్మాణం కూడా చేయాల్సి ఉన్నా నేటికీ పనులుపూర్తి చేయలేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు నిత్యం ఈ రోడ్లపై నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బీటీ రోడ్లను పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ డీఈ రమాదేవిని సంప్రదించగా సింగోటం ఏదుట్ల రోడ్డు పనులు కొంత ఆలస్యమైనదని నర్సాయపల్లి, చెన్నారం మధ్య పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నట్లు వివరించారు.

కొండ్రావుపల్లి ఎత్తం రోడ్డు ఇలా..



నాగులపల్లి సమీపంలో ఇలా..

ఎత్తం మైలారం గ్రామాల మధ్యన గుంతలుగా మారిన రోడ్డు

ముత్తిరెడ్డిపల్లి సమీపంలో బీటీ రోడ్డు ఇలా..

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు మంజూరు

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 9 : మండలంలోని తూడుకుర్తి గ్రామంలో నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి రూ.200కోట్లు మంజూరు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే స్వగ్రామం తూడుకుర్తిలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200 కోట్లు విడుదలయ్యాయి.

పౌష్టికాహారాన్ని అందించాలి

అచ్చంపేట రూరల్, మార్చి 9 : వసతిగృహంలో ఉండి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని విద్యార్థి సేన ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల మారుతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలోని వసతి గృహాలను ఆయన సందర్శించి విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలను వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రెగ్యులర్ వార్డెన్లు ఉండక పోవడం ఇన్‌చార్జిలతో ప్రభుత్వం కాలం వెళ్ళదీస్తుందన్నారు. ఒక్కరికి ఒక్కటే హాస్టల్ బాధ్యతలు అప్పగిస్తే పర్యవేక్షణ మెరుగుపడుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల కాస్మొటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు పాల్గొన్నారు.

కిసాన్ మేళాలో పాల్గొనండి

వంగూరు, మార్చి 9 : నూనే గింజల ఉత్పత్తిని పెంచే విధంగా ఈ నెల 13న హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో నిర్వహించే కిసాన్ మేళాలో మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొనాలని మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిణి ఆదివారం ప్రకటనలో కోరారు. ఈ మేళాలో నూనే గింజల ఉత్పత్తిని పెంచే విధంగా శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించనున్నారన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పంటల దిగుబడిని మరింత అభివృద్ధి చేసేవిధంగా రైతులకు ఈ మేళా దోహదపడుతుందని ఎఓ తెలిపారు.

వెయిట్‌లిఫ్టింగ్‌లో కల్వకుర్తి యువకుల ప్రతిభ

వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించిన కల్వకుర్తి యువకులు

కల్వకుర్తి, మార్చి 9 : కల్వకుర్తి పట్టణానికి చెందిన యువకులు 59కిలోలు, 66కిలోల విభాగంలో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. తెలంగాణ ఫవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో కల్వకుర్తికి చెందిన ఫిరోజ్ 59కిలోల విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించాడు. అదేవిధంగా 66కిలోల విభాగంలో పోలో రిక్షిత్ ద్వితీయ స్థానంలో సిల్వర్ మెడల్ సాధించాడు. ప్రతిభ కనబర్చిన వీరిని కల్వకుర్తి వాసులు అభినందించారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చంద్రబండ తండాలో భూమి పూజచేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పెద్దకొత్తపల్లి, మార్చి 9: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ముష్టిపల్లిలో రూ. 3.20కోట్లతో బీటీ రోడ్డు పనులకు, కొత్తయాపట్లలో రూ. 2.95 కోట్లతో 33బై 11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, చంద్రబండ తండాలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజచేశారు. సాతాపూర్‌లో రైతులకు 200 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు అందజేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ మేకల గౌరమ్మ, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు దండు నర్సింహ, గోపాల్ రావు, మాజీ సర్పంచ్‌లు బాలు నాయక్, రాంలాల్, మాజీ ఎంపీటీసీ తిరుపతమ్మ, మాజీ ఉప సర్పంచ్ రవి కుమార్, గ్రామ పెద్దలు తిరుపతి నాయక్, గోపాల్ నాయక్, పీర్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని ప్రారంభించిన మంత్రి

పెంట్లవెల్లి, మార్చి 9 : మండలంలోని జటప్రోల్ గ్రామంలో మాజీ ఎంపీపీ గోవింద్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చంద్రమ్మ వైద్య శిబిరాన్ని రాష్ట్రఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదలకు వైద్యం అందించాలన్నా సంకల్పంతో ముందుకొచ్చి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.

ఇలాంటి కార్యక్రమం నిర్వహించేందుకు ముందుకొచ్చినా వచ్చిన డాక్టర్ చైతన్యగౌడ్‌ను అభినందించారు. త్వరలో జటప్రోల్ గ్రామంలో రూ,150కోట్ల తో ఇంటిగ్రేటేడ్ పాఠశాల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా కొప్పునూరు-జటప్రోల్ గ్రామాల సరిహద్దులో 5 ఎకరాల్లో భారీ గోదాంను నిర్మించనున్నామన్నారు. కార్యక్రమంలో రామన్‌గౌడ్, వెంకట స్వామిగౌడ్ ఉన్నారు.

ఇంటిగ్రేటెడ్ నిర్మాణానికి రూ 200కోట్ల నిధులు

అచ్చంపేట రూరల్, మార్చి 9 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రతి నియోజకవర్గంలో నిర్మాణానికి రూ200 కోట్లు మంజూరు చేశామని ఎక్సైజ్,పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నత విద్యను అన్నిరకాల వసతులతో సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ,మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు,మార్కెట్ చైర్‌పర్సన్ రజిత, మాజీఎంపీపీ సూర్యప్రతాప్‌పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం పనిచేస్తా

జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బల్మూరు, మార్చి 9 : నియోజకవర్గంలో అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని కొండారెడ్డిపల్లిలో నూతన జీపీ భవనం, సీసీరోడ్లకు భూమిపూజ చేశారు. మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ భవనం, ఐటీడీఏ నిధులను నిర్మించిన ప్రభుత్వ దవాఖానకు ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసులు, నాయకులు వెంకట్‌రెడ్డి ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

కల్వకుర్తి, మార్చి 9 : మండలంలోని తర్నికల్ గ్రామం ఎస్సీ కాలనీలోని పోచమ్మ ఆలయ అభివృద్ధికి ఆదివారం గ్రామానికి చెందిన రాజేందర్ రెడ్డి విజేందర్ రెడ్డిరూ.లక్ష, యాపర్ల కిరణ్‌కుమార్ రెడ్డిరూ.50,116 విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళం అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాండు, శ్రీనివాసులు, భాను చందర్, కిరణ్‌కుమార్‌రెడ్డి, దేవయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి ఇంట్లో చోరీ

తాడూరు, మార్చి 9 : మండలంలోని సిర్సవాడ గ్రామంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన చోటు చేసుకున్నది. బాధితుడి వివరాల ప్రకారం.. సిర్సవాడ గ్రామానికి చెందిన మల్లయ్య తన కుటుంబ సభ్యులతో పాటు మన్నెం కొండకు వెళ్లడంతో ఇంటికి తాళం వేశారు. దీంతో గమనించిన దుండగులు అర్ధరాత్రి చోరీకి పాల్పడి ఇంటి తాళాన్ని విరగ్గొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాను ధ్వంసం చేసి 25గ్రాముల నాణ్యం, 5గ్రాముల చెవి పోగు, 2 జతలకు సంబంధించి 30గ్రాములు వెండితోపాటు రూ.20వేల నగదును అపహరించుకువెళ్లారు. తెల్లవారు జామున ఇంట్లో చోరీ జరిగినట్లు గమనించిన చుట్టుపక్కల వారు మల్లయ్యకు సమాచార విచ్చడంతో హుటాహుటిన చేరుకుని పోలీసులకు సమాచారమందించారు. దీంతో ఘటనా స్థలికి ఎస్సై గురుస్వామి, క్లూస్‌టీమ్ చేరుకుని చోరీ జరిగిన విధానాన్ని పరిశీలించి వేలి ముద్రలు స్వీకరించారు. జరిగిన చోరీ ఘటనపై మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు.

వెల్దండ, మార్చి 9 : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇరువురికి గాయాలైన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. వివరాలోకెళ్తే.. మండలంలోని బైరాపూర్ గ్రామానికి చెందిన మన్నెం యాదయ్య శ్రీరాములమ్మ దంపతులు కల్వకుర్తి పట్టణంలో ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా గుండాల సమీపంలో ఎదురుగా వస్తున్న కారు -బైక్‌లు ఢీ కొట్టుకోవడంతో యాదయ్యకు గాయాలయ్యాయి. దీంతో వెల్దండ 108 వాహనం సహాయంతో కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అదేవిధంగా పెద్దాపూర్ గ్రామానికి చెందిన పోలయాదయ్య అనే వ్యక్తి హైదరాబాద్ -శ్రీశైలం జాతీయ రహదారిపై వెల్దండ సమీపంలో రోడ్డు ప్రక్కన ఆటో నిలిచిపోగా తిరిగి స్టార్ట్ చేసేందుకు త్రాడు గుంజుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో పోలయాదయ్యకు గాయాలయ్యాయి. ఘటనలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

సభను విజయవంతం చేయాలి

బల్మూరు, మార్చి 9 : తెలంగాణ ఆరెకటిక సంఘం అధ్వర్యంలో ఈనెల 11న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించే ఆరెకటిక మహాసభకు అందరు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగశేషు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ మహాసభకు కులబంధువులు, అభిమానులు పాల్గొని రాష్ట్ర ప్రభుతానికి ఆరెకటికుల ఐక్యత చూపించాలన్నారు. ఈ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్రమంత్రులు హాజరవుతున్నారన్నారు.

రాష్ట్రస్థాయికి విద్యార్థుల ఎంపిక

అచ్చంపేట టౌన్, మార్చి 9 : కల్వకుర్తి పట్టణంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో పట్టణంలోని ఎంఎస్ఎన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ మన్సూర్ ఖాన్ ఆదివారం ప్రకటన తెలిపారు. 400, 100 మీటర్ల విభాగంలో, జావలిన్ త్రోలో కృష్ణ, రాములు, మొదటి స్థానం నిలిచారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారులు పరశురాం, వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ డెలివరి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సమావేశంలో పాల్గొన్న గ్యాస్ డెలివరి కార్మికులు

అచ్చంపేట, మార్చి 9 : రాష్ట్రంలో కుకింగ్ గ్యాస్ డెలివరి కార్మికులుగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం న్యాయపరమైన సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరి వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జిల్లా గ్యాస్ డెలివరి కార్మికుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్మికుల చట్టాలు ఉల్లంఘిస్తూ డెలివరి కార్మికులను వివిధ రకాలుగా వేధిస్తున్నారన్నారు. ఇకనుంచి వేధింపులకు భయపడేది లేదని చట్టపరంగా సమస్యల సాధనకు పోరాటాలు చేస్తానన్నారు. కార్మికులకు చట్టపరంగా ఇవ్వాల్సిన వేతనాలు, పీఎఫ్, ఈఎఫ్ఐ, ఇన్సూరెన్స్ తదితర అన్ని తక్షణమే గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వేతనాలు, కమీషన్ ఇవ్వకుండా వేదిస్తే హైదరాబాద్‌లో కార్మిక శాఖకమిషనరేట్‌ను ముట్టడి స్తానని హెచ్చరించారు. అనంతరం సంఘం సలహాదారులు రాజు, కేవీ గౌడ్ మాట్లాడుతూ కార్మికుల కష్టంమీద గ్యాస్ యాజమాన్యాలు అధిక ఆదాయం కోసం కక్కుర్తిపడుతున్నారన్నారు. గ్యాస్ ఏజెన్సీలను కార్మికులు తమ హక్కులు, రావాల్సిన బకాయిలను పోరాడి సాధించుకోవాల్సిన అవసరముందన్నారు. కార్మికుల కష్టంపైన యాజమాన్యాలు ఆర్థికంగా లబ్ధిపొందుతూ డెలివరి కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా, పీఎఫ్, ఇన్సూరెన్స్‌లాంటి వర్తింపజేయకుండా పొట్ట గొడుతున్నారన్నారు. కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరంగా ముందుకు వెళ్తామన్నారు. జిల్లావ్యాప్తంగా ఐక్యంగా ఉండి చట్టపరంగా రావాల్సిన సౌకర్యాలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్యామ్‌సుందర్ గౌడ్, రమేశ్, తిరుపతి, కుమార్, రామలింగం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆటోకార్మికులకు రూ.12వేల జీవనభృతిని చెల్లించాలి

ఐతోల్‌లో ఆటోకార్మికుల సమస్యలపై సర్వే నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

తాడూరు, మార్చి 9 : రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో రవాణా కార్మికులకు జీవనభృతిని చెల్లించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన మోటారు వాహనాల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కాశన్న డిమాండ్ చేశారు. మండలంలోని ఐతోల్ గ్రామంలో బస్టాండ్‌వద్దగర ఆటోకార్మికులు సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కాశన్న మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల మంది ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, కానీ వీరి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చట్టాలు తీసుకురాక పోగా వారి భవిష్యత్తును నిర్వీర్యంచేయకుండా అటు కేంద్ర ప్రభుత్వం 2019 మోటారు వాహనాల చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత బస్సును అమలు చేయడం వల్ల ఆటోరవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్ష మంది ఆటోకార్మికులు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు. వెంటనే ఆటో రంగ కార్మికులకు జీవనభృతి సంక్షేమం బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శేఖర్, గోపాల్, ఎల్లయ్య, అజయ్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో అన్నదాన ఆదర్శనీయం కరివేన సత్రం

శ్రీశైలం, మార్చి 9 : శ్రీశైల మహా క్షేత్రంలో యాత్రికులకు సేవలందించడంలో అఖిల భారత బ్రాహ్మణ కరివేన సత్రం అన్నదాన సత్రం అన్ని సత్రాలకు ఆదర్శనీయంగా ఉండటం హర్షించదగినదని ఒలేక్టా సంస్థ చైర్మన్ కేవీ ప్రదీప్ అన్నారు. ఆదివారం సంఘం ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ ఆధ్వర్యంలో కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. 136 యేండ్ల క్రితం శ్రీశైల క్షేత్రంలో ప్రారంభమైన నిత్యాన్నదాన సత్రం యాత్రికులకు సేవలందిస్తూ ప్రస్తుతం భారత దేశంలోని ప్రముఖ క్షేత్రాల్లో శాఖలుగా విస్తరించడం అభినందనీయమన్నారు. సమావేశంలో డాక్టర్ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు నరేంద్ర, కోశాధికారి హరి హళవు, చిదంబరరావు, ప్రదీప్‌కుమార్, రామకృష్ణలు పాల్గొన్నారు.

పాల బిల్లులు అందించి రైతులను కాపాడండి

వంగూరు మార్చి 9 : పాల బిల్లులు అందించి పాడి రైతులను కాపాడాలని బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్య